GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 19-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# కలిసొస్తున్న కలప.. ఫారెస్ట్ పరిధిలో నరికివేత.!



## అర్ధరాత్రి అక్రమ తరలింపు?
## అడవులకు తూట్లు.. లక్షల్లో సొమ్ము.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండల పరిధిలోని బుగ్గ అటవీ ప్రాంతం, వెంకెపల్లి గ్రామ చుట్టు పక్క ప్రాంతాలలో విలువైన చెట్ల నరికివేతపై స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది. అడవిలోని మద్ది చెట్లను కొందరు అక్రమంగా నరికివేసి, కలపను తరలిస్తున్నారన్న ఆరోపణలు తెరపైకి వచ్చాయి. కొంతకాలంగా రాత్రి సమయాల్లో అనుమానాస్పద వాహనాల రాకపోకలు సాగుతున్నాయని, గ్రామస్తులు చెబుతుండటంతో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. అజిలాపురం, వెంకెపల్లి, తదితర గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న, బుగ్గ అటవీ ప్రాంతంలో అక్కడక్కడా చెట్లను నరికివేసిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా మద్ది వంటి విలువైన చెట్లను లక్ష్యంగా చేసుకుని, నరికివేత జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అటవీ లోపలి ప్రాంతాలకు లారీ వంటి వాహనాలు వెళ్లడం కష్టంగా ఉండడంతో, ట్రాక్టర్ల ద్వారా రాత్రులు డంప్ చేస్తూ, అనంతరం వాటిని ముక్కలుగా చేసి పట్టాలు కట్టి లారీలలో, బులేరో వాహనాల్లో తరలిస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.! పగటి పూట కంటే రాత్రివేళల్లోనే ఈ తరహా కార్యకలాపాలు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.! ఈ అటవీ ప్రాంతంలో రాత్రి సమయంలో వాహనాలు సంచరిస్తుండటంపై, ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చెట్ల నరికివేతకు

మిగతా 2లో

## అటవీశాఖ తీరుపై ప్రజల అనుమానాలు..
## గొడ్డలి వేటు మాటున ఆ అధికారి కరుణ..!

# మణికొండలో అక్రమ పార్కింగ్ దందా:
## ప్రజా స్థలాన్ని మింగేస్తున్న ప్రైవేట్ సంస్థ




- పార్కు కేటాయింపు స్థలంలో ఎంజీ కార్ల సందడి: స్థానికుల తీవ్ర ఆగ్రహం
- అధికారుల అండదండలతోనే ఆక్రమణలా?
- తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్

2లో

## అధికారుల అండ

నార్సింగి సర్కిల్ పరిధిలోని మణికొండలోని ఒక కాలనీలో ప్రజా అవసరాల కోసం, పార్కు లేదా ప్రజల సమాజ వికాస కేంద్రం నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. ప్రజలు ఆ స్థలంలో పనుల కోసం వెళ్తే అక్కడ వందల సంఖ్యలో నిలిపి ఉన్న కొత్త ప్రైవేట్ కార్లు దర్శనమిస్తున్నాయి. ఒక ప్రముఖ వాహన విక్రయ సంస్థ తమ షోరూమ్ కార్లను భద్రపరచడానికి ఈ ప్రభుత్వ భూమిని నిరభ్యంతరంగా వాడుకుంటోంది.

# బైబిల్ బోధన..క్షుద్రపూజల ప్రస్తావనా..?

- ప్రభుత్వ ఉపాధ్యాయుడి తీరుపై విద్యార్థుల ఆరోపణలు
- పాఠశాలకు చేరుకొని ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు,బీజేపీ నాయకులు
- నవాబ్ పేట్ మండలం పులు మామిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ ఘటన
- పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ప్రధానోపాధ్యాయులు శిరీష
- వాస్తవాలు తేల్చి చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకుల డిమాండ్

7లో

# కలిసొస్తున్న కలప.. ఫారెస్ట్ పరిధిలో నరికివేత.!



(మొదటి పేజీ తరువాయి)

ఉపయోగించే పరికరాలు, కలప తరలింపునకు వినియోగించే వాహనాలపై అధికారులు నిఘా పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమంగా చెట్లను నరికితే అటవీ సంపదకు నష్టం వాటిల్లడమే కాకుండా, పర్యావరణంపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనితో బుగ్గ ఫారెస్ట్‌లో రాత్రివేళ ఫారెస్ట్ అధికారులు గస్తీ పెంచి, అనుమానాస్పద రాకపోకలను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఇరవై రోజులుగా ఆగని అక్రమ దందా..!**

స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం సుమారు ఇరవై రోజులుగా, అటవీ ప్రాంతంలో చెట్ల నరికివేతకు సంబంధించిన కదలికలు కనిపిస్తున్నాయని చెబుతున్నారు. పక్కా ప్రణాళికతోనే ఈ వ్యవహారం కొనసాగుతున్నట్లు, ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని కోరుతున్నారు. ఇటీవల నరికిన చెట్ల సంఖ్య, వాటి వివరాలు, కలప ఎక్కడికి తరలించారనే అంశాలపై విచారణ జరిగితే, వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అనుభవజ్ఞులు అంటున్నారు.

**అటవీ సంపదకు కాపలా ఎవరు? అందుబాటులో ఉండని ఆఫీసర్!?**


ఇదిలా ఉండగా కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చెయ్యని, ఫారెస్ట్ అధికారి

## అధికారి స్పందన కోసం ప్రయత్నం.. ఎప్పటి లాగే ఫోన్ ఎత్తని వైనం..!?

**ఈ ఆరోపణలపై అటవీశాఖ అధికారుల వివరణ తెలుసుకునేందుకు, ఫారెస్ట్ ఎఫ్ఆర్ఓను చరవాణి ద్వారా క్రైమ్ మిర్రర్ సంప్రదించి వివరణ కోరేందుకు ప్రయత్నించింది. అయితే ఆయన స్పందించలేదు. దీనితో చెట్ల నరికివేత ఆరోపణలపై అటవీశాఖ, అధికారిక వివరణ ప్రస్తుతం అందుబాటులోకి రాలేదు. ఈ ఫారెస్ట్ అధికారి నిజానికి ఫోన్ లు లిఫ్ట్ చెయ్యడని, ఎక్కువ సార్లు చేస్తే కట్ చేస్తాడని కోసమెరుపు..**

వల్లే ఈ అక్రమ దందా కొనసాగుతుందని, ఈ వ్యవహారంలో అయ్యగారి పాత్ర ఉందంటూ అనేకులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రజల ఫోన్ లిఫ్ట్ చెయ్యలేని పరిస్థితిలో, అటవీ అధికారులు ఉండటం సరికాదని గ్రామస్థులు అంటున్నారు.! క్షేత్ర స్థాయిలో ఉంటున్నాము అని చెప్పడమే తప్ప, ఉద్యోగాలు చెయ్యడం లేదని, అటవీ అభివృద్ధికి, రక్షణకు అధికారులు ఏమాత్రం జవాబుదారిగా ఉండటం లేదని వాదన..!? బుగ్గ అటవీ ప్రాంతంలో చెట్ల నరికివేతపై వస్తున్న ఆరోపణలు నిజమైతే, వెంటనే అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. అటవీ మార్గాల్లో తనిఖీలు నిర్వహించడం, రాత్రివేళల్లో గస్తీ ముమ్మరం చేయడం, కలపను తరలించే వాహనాలపై పరిశీలన చేపట్టడం ద్వారా, ఈ వ్యవహారంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ చెట్ల నరికివేత, అక్రమ దందాపై అధికారుల కరుణ ఉందని పబ్లిక్ అనుకుంటున్నారు..!?

# మణికొండలో అక్రమ పార్కింగ్ దందా




గండిపేట్,(క్రైమ్ మిర్రర్): ఉదయాన్నే చిన్నారులు ఆడుకోవడానికి, వయోవృద్ధులు కాసేపు ప్రశాంతంగా గడపడానికి ఉపయోగపడాల్సిన ఈ విలువైన స్థలం ప్రైవేట్ వ్యాపార సంస్థకు పార్కింగ్ స్థలంగా మారిపోవడం చూసి స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజా స్థలంలో ప్రైవేట్ వ్యాపారం**

ప్రజా ప్రయోజనాల కోసం నిర్దేశించిన స్థలాన్ని ఒక ప్రైవేట్ సంస్థ తమ సొంత లాభాల కోసం ఎలా వాడుకుంటుందని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. రోజురోజుకూ ఇక్కడ కార్ల సంఖ్య పెరిగిపోతుండటంతో రహదారిపై తీవ్ర రాకపోకల అంతరాయం ఏర్పడుతోంది. వాహనాలు రాకపోకలు సాగించే సమయంలో స్థానిక నివాసితులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రజల సౌకర్యం కోసం కేటాయించిన స్థలాన్ని వ్యాపార అవసరాలకు అప్పగించడానికి ఎవరికి అధికారం ఉందో సమాధానం చెప్పాలని స్థానికులు నిలదీస్తున్నారు.

**అధికారుల మౌనంపై అనుమానాలు**

ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారుల మౌనం అనేక అనుమానాలకు తావిస్తోంది. అసలు ఈ స్థలాన్ని కార్ల పార్కింగ్ కోసం ఉపయోగించడానికి అధికారులు ఏమైనా అనుమతులు ఇచ్చారా, ఇస్తే ఏ నిబంధనల ప్రకారం ఇచ్చారో బహిరంగంగా స్పష్టం చేయాలని కాలనీ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ ఎలాంటి అనుమతులు లేకపోతే అధికారులు తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, ఆక్రమణలను తొలగించి, ప్రైవేట్ సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజా స్థలాన్ని వెంటనే పునరుద్ధరించాలని నివాసితులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## రాపాక విజయరాజు తల్లిని పరామర్శించిన ఎంపీ రఘునందన్‌రావు

**త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష**

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 18: గుండె శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న డిజెఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు, జర్నలిస్ట్ రాపాక విజయరాజు తల్లిని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు శుక్రవారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎంపీ.. వైద్యుల సూచనలు పాటిస్తూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజయరాజు, ఆయన సతీమణి విజయలక్ష్మి, కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపురం జగన్, డిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి తదితరులు పాల్గొని విజయరాజు తల్లిని పరామర్శించారు. తన తల్లిని పరామర్శించిన ఎంపీ రఘునందన్‌రావు, ఇతర నాయకులకు రాపాక విజయరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## డిజెఎఫ్ రాష్ట్ర మహాసభల కరపత్రిక ఆవిష్కరణ

**హత్నూరలో కరపత్రిక ఆవిష్కరించిన అధికారులు**

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 18: అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న దళిత జర్నలిస్టుల ఫోరం (డిజెఎఫ్) 11వ రాష్ట్ర మహాసభల కరపత్రికను శుక్రవారం హత్నూర మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ ఫర్వీన్ షేక్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో మహమ్మద్ యూసుఫ్, ఎస్సై శ్రీధర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న దళిత జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. వర్కింగ్ దళిత జర్నలిస్టులకు అభయహస్తం కింద రూ. 12 లక్షల ఆర్థిక సాయం, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన డిమాండ్లను సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభల్లో ప్రవేశపెట్టి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. జిల్లాలోని దళిత జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవదాస్, ఉమ్మడి మెదక్ అధ్యక్షుడు రేపాక విజయ్ రాజు, జిల్లా కమిటీ సలహాదారు మీనంపల్లి కిషన్ రావు, జిల్లా కార్యదర్శి ముక్కగళ్ళ యాదన్న, కార్యవర్గ సభ్యులు పరమేశుల కిష్టయ్య, ఆవుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తా.. ముచ్చపోతుల శ్రీనివాస్

క్రీడాకారులకు భోజన వసతి..

సేవాభావం చాటుకున్న ముచ్చపోతుల శ్రీనివాస్

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులు, క్రీడాకారులకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. తన దివంగత తల్లిదండ్రులు కి.శే. ముచ్చపోతుల మారయ్య -- రాములమ్మ గారల జ్ఞాపకార్థం క్రీడాకారులందరికీ మధ్యాహ్నం ఉచిత భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.క్రీడల నియోజకవర్గ కన్వీనర్ జానయ్య ,మండల విద్యాధికారి తల్లమల్ల మల్లేశం ,సర్పంచ్ పాలకూరి రమాదేవి భర్త నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు లతో కలిసి ముచ్చపోతుల శ్రీనివాస్ స్వయంగా భోజనాలు వడ్డించి తన ఉదారతను చాటుకున్నారు.,గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు,వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడం తన బాధ్యతగా భావించి ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పల్లెల నుండి వచ్చిన విద్యార్థుల పట్ల శ్రీనివాస్ చూపిన అభిమానం,సామాజిక బాధ్యత అభినందనీయమని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పి.ఇ.టి పిడి ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## డీ-స్టార్ట్ స్కాలర్‌షిప్ పరీక్షకు విద్యార్థులు సిద్ధం కావాలి

ఈ నెల 20న పరీక్ష.. ఇంటర్ రెండు సంవత్సరాలకు స్కాలర్‌షిప్

దీక్ష జూనియర్ కళాశాల డైరెక్టర్లు రాజు, ప్రభాకర్



**క్రైమ్ మిర్రర్, కూకట్ పల్లి :** దీక్ష జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన "డీ-స్టార్ట్ పేరుతో స్కాలర్‌షిప్ పరీక్ష నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్లు రాజు, ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ పరీక్ష మంచి అవకాశమని వారు పేర్కొన్నారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 10వ తరగతి నుంచే స్కాలర్‌షిప్ అందించడంతో పాటు, ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల చదువుకు కూడా ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ముందుగానే స్కాలర్‌షిప్ అవకాశాన్ని కల్పించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలుస్తుందని పేర్కొన్నారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో పరీక్షకు హాజరై, మంచి ప్రతిభ కనబరిచి స్కాలర్‌షిప్ పొందాలని వారు కోరారు. విద్యార్థుల భవిష్యత్ విద్యాభివృద్ధికి డీ-స్టార్ట్ స్కాలర్‌షిప్ పరీక్ష ఎంతో దోహదపడుతుందని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో మెనూ అమలు చేయాలి

పేరుకు ఒక మెనూ అమలు చేసేది మరొక మెనూ

విద్యార్థులకు నాసిరకం భోజనం పెడుతున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ ఖమ్మం డివిజన్ అధ్యక్షులు త్రినాథ్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నగర కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు త్రినాథ్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పెడుతున్నటువంటి ఏజెన్సీలు ఎక్కడ కూడా మెనూ అమలు చేయడం లేదని పేరుకి ఒక మెనూ గోడ పైన అతికించి చూపిస్తూ వాళ్లకి ఇష్టం వచ్చిన కూరలను నీళ్ల చారును పెడుతూ విద్యార్థులను అనేక సమస్యలకు గురి చేస్తున్నారని ఈ ఘటన పైన ఎక్కడా కూడా ఎంఈఓ కానీ డీఈఓ కానీ స్పందించిన పరిస్థితి లేదని. వారి పెట్టేటువంటి నీలచారు ఇష్టానుసారంగా ఉండేటువంటి కూరలు తినలేక విద్యార్థులు ఇంటి వద్ద నుంచి బాక్సులు తెచ్చుకొని మరి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని చేస్తున్నారు. ఎక్కడ కూడా అధికారులు పర్యవేక్షణ చేయడం లేదని పురుగులు వచ్చిన అన్నాని సైతం విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో ఓటిస్తున్నారని. టెండర్లు తీసుకుని నాసిరకమైన భోజనాన్ని పెడుతున్నటువంటి ఏజెన్సీ నడుపుతున్న వారి పైన చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడి ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన భోజనాన్ని విద్యార్థులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ భోజనం పరిశీలన కార్యక్రమంలో డివిజన్ నాయకులు శ్యామ్, లోకేష్, భరత్, గణేష్, సందీప్, సుశాంత్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ ఎస్, బీజేపీ మతోన్మాద ముసుగులో అంబేద్కర్ పై మనువాద దాడిని ఖండించండి

అంబేద్కర్ పై హమారా ప్రసాద్ దాడిని నిరసిస్తూ ఖమ్మంలో కెవిపిఎస్ నిరసన



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఆర్ ఎస్ ఎస్ బీజేపీ మతోన్మాద ముసుగులో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా బి ఆర్ అంబేద్కర్ పై హమారా ప్రసాద్ అనే మతోన్మాది 'కల్పిత నాయకుడు అంబేద్కర్' అనే పేరుతో బుక్ ను తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన దుశ్చర్య అని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. శుక్రవారం స్థానిక ఎన్నెస్పీ క్యాంప్ గేట్ వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ పై హమారా ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆందోళన నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్ లు మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ బీజేపీ కనుసన్నలలో ఉద్దేశపూర్వకంగానే దళితులపైన, మహిళలపైన, మైనార్టీలపైన బిజెపి పాలిత రాష్ట్రాల్లో యదేచ్ఛగా దాడులు, హత్యలు, అత్యాచారాలూ కొనసాగుతున్నాయని అంతటితో ఆగకుండా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై మనువాద ముసుగులో కల్పిత రాతలు రాయిస్తున్నారని వారు దుయ్యబట్టారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక రాజ్యాంగం యొక్క మూల స్థంభాలైన లౌకికవాదం, సమైక్యవాదం, ఆర్థిక, సామాజిక న్యాయం వంటి మౌలిక అంశాలపై దాడిని ముప్పేట కొనసాగిస్తూ తన మనువాద ఎజెండాను బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నదని వారు విమర్శించారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలతో బుక్ ముద్రణకు పాల్పడిన హమారా ప్రసాద్ ను కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, నగర నాయకులు రేడపంగి ప్రకాష్, సుభాష్ పివాల్, చెరుకుపల్లి వీరభద్రం, గుమ్మడి బిక్షం, హెచ్ వెంకటేశ్వర్లు, సిద్దెల రాజు, మాచర్ల గోపాల్, జె వెంకన్న బాబు, జిల్లా ఉపేందర్, రాందాస్, ఆరేంపుల సురేష్, రామకృష్ణ, స్వామి, నాగేశ్వరరావు, రాంబాబు, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జక్కుల రాములు మృతికి కాంగ్రెస్ నేతల సంతాపం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** వెల్దండ మండలం గుండాల గ్రామ సర్పంచ్ జక్కుల వెంకటయ్య తండ్రి జక్కుల రాములు మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామానికి చేరుకున్న నాయకులు జక్కుల రాములు పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భూపతిరెడ్డి, వెల్దండ సర్పంచ్ మట్ట వెంకటయ్య గౌడ్, కంటోన్‌పల్లి సర్పంచ్ లక్ష్మణస్వామి, కాంగ్రెస్ నాయకులు రషీద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, రఘూల్ తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. జక్కుల రాములు మృతి కుటుంబానికి తీరని లోటని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.



# శంకర్‌పల్లి బాలికల ఉన్నత పాఠశాలలో గడ్డం రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**విద్యార్థినులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ చేసిన శంకర్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి:** చేవెళ్ల పార్లమెంట్ మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థినులతో కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయులు మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

**విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత**

ఈ సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి ఉపయోగపడే వస్తువులను అందించడం మంచి కార్యక్రమమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా విద్యార్థినులకు ప్లేట్లు, గ్లాసులు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ జూలకంటి శ్వేత పాండురంగారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు చేకూరి గోపాల్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రమౌళి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు గణేష్, అశోక్, దండు రాజేశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సర్ తాజ్, శంకర్, భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, నాయకులు పార్శి బాలకృష్ణ, శ్రీనివాస్, శేరి అనంతరెడ్డి, రఘునందన్ రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి పీఆర్వో కాటం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఓటరును కాపాడే బాధ్యత మనదే...

**బీఎల్‌ఏలు, సూపర్‌వైజర్లు అప్రమత్తంగా పనిచేయాలి: టీపీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును కోల్పోకుండా బూత్ స్థాయిలో బీఎల్‌ఏలు, సూపర్‌వైజర్లు, కాంగ్రెస్ నాయకులు అప్రమత్తంగా పనిచేయాలని టీపీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మైసిగండిలోని ఎంఆర్‌జీ ఫంక్షన్ హాల్‌లో కడ్తాల్ మండల బీఎల్‌ఏలు, సూపర్‌వైజర్లు, ఇన్‌చార్జ్‌లు, కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో నోటీసులు అందుకున్న అర్హులైన ఓటర్లు సరైన పత్రాలను సమర్పించేలా బీఎల్‌ఏలు సహకరించాలని సూచించారు. తెలంగాణలో ఎస్‌ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్లు జాబితాలో మిగిలేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్నికల అధికారులు ఇప్పటికే స్పష్టం చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన పత్రాలను సమర్పించే విషయంలో క్షేత్రస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. అలాగే 18 ఏళ్లు నిండిన యువతకు ఫారం-6 ద్వారా కొత్త ఓటు నమోదు చేయించాలని, అనర్హులైన ఓటర్లపై నిబంధనల ప్రకారం ఫారం-7 ద్వారా అభ్యంతరాలు తెలియజేయాలని, ఓటరు వివరాల్లో తప్పులు ఉంటే ఫారం-8 ద్వారా సవరణలు చేసుకోవాలని సూచించారు. ఈ ఫారాల వినియోగంపై తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి మార్గదర్శకాలు కూడా ఇదే విధానాన్ని పేర్కొంటున్నాయి. ఎస్‌ఐఆర్ రెండో దశలో ప్రతి బీఎల్‌ఏ, సూపర్‌వైజర్, కాంగ్రెస్ నాయకుడు సమన్వయంతో పనిచేసి అర్హులైన ఓటర్లకు అవసరమైన సహకారం అందించాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చేగురి వెంకటేష్, కడ్తాల్ మండల పార్టీ అధ్యక్షులు పోతుగంటి శంకర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సభావత్ విద్యానాయక్, సురేందర్ రెడ్డి, జోహార్‌లాల్ నాయక్, హీరాసింగ్ నాయక్, సత్యం గౌడ్, సుమన్, జగన్ నాయక్, సత్యనారాయణ, మహేష్, తులసీరామ్, రమేష్ గౌడ్, డాక్టర్ శ్రీను, సంతోష్, విక్రమ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

**సర్పంచ్ పానుగోతు వసంత బాలు నాయక్**



**క్రైమ్ మిర్రర్, సంస్థాన్ నారాయణపురం:**-మునుగోడు అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు సంస్థాన్ నారాయణపురం మండలం వెంకంబావి తండాకు చెందిన లబ్ధిదారులు పానుగోతు లలిత 60000,పానుగోతు పాండు 60000 ల రూపాయల చెక్కులు సర్పంచ్ పానుగోతు వసంత బాలు నాయక్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుజాత గోపాల్, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు కరంటోత్ రమేష్ నాయక్ ,గ్రామ శాఖ అధ్యక్షులు రమావత్ రాజు, పానుగోతు క్రిష్ణ ,వార్డు మెంబర్ రమావత్ లాల్సింగ్, వడ్త్య శంకర్ ,వడ్త్యశ్రీను, కొర్ర ఘంష నాయక్, , కరంటోత్ రాజు, పానుగోతు గోపి నాయక్, రమావత్ రమేష్ ,కరంటోత్ రమేష్, లక్మన్, రమావత్ లాలు ,కరంటోత్ రమేష్ జగ్నా , కరంటోత్ భాస్కర్,కరంటోత్ రఘు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్నేహబంధానికి నిలువెత్తు నిదర్శనం.. అలీ కుటుంబానికి అండగా మిత్రులు

**రూ.40 వేల ఆర్థిక సాయం.. కుమార్తె భవిష్యత్తుకు ఏటా రూ.20 వేల భరోసా**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతిపేట గ్రామానికి చెందిన మొహమ్మద్ అలీ కుటుంబానికి ఆయన చిన్ననాటి మిత్రులు, పదో తరగతి పూర్వ విద్యార్థులు (2004 బ్యాచ్) అండగా నిలిచారు. రఘుపతిపేటకు చెందిన మిత్రులంతా కలిసి శుక్రవారం అలీ కుటుంబ సభ్యులకు రూ.40 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మిత్రుల్లో ఒకరైన దండుగుల వెంకటేష్ మరో అడుగు ముందుకేసి అలీ కుమార్తెకు 18 ఏళ్ల వయస్సు వచ్చే వరకు ప్రతి సంవత్సరం రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందేలా తన ఖాతా నుంచి జమ చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన చిన్ననాటి మిత్రులందరికీ మొహమ్మద్ అలీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మిత్రుల ఔదార్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్. శేఖర్ చౌహాన్ తో పాటు రఘుపతిపేటకు చెందిన అలీ చిన్ననాటి మిత్రులు, పదో తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు....



**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్, సాయినగర్‌లో జనతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్ , రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు గంగల రాధాకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, దేశానికి మరిన్ని సేవలు అందించాలని, ఆయన చేపట్టే ప్రతి మంచి కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ఆరోగ్యం, ఆయురారోగ్యాలను ఆకాంక్షిస్తూ కాలనీ వాసులతో కలిసి ఆశీర్వాద జ్యోతులు వెలిగించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు కొండకల్ ఆనంద్ కుమార్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ కొండకింది గోవర్ధన్ రెడ్డి , ఇజ్జత్ నగర్ డివిజన్ అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి , ఉమ్మడి మాదాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి శివ యాదవ్ , సీనియర్ నాయకులు అశోక్ యాదవ్ , యాదయ్య , కె. రాజు, ఈ. రాజు, కుమార్, గోపాలకృష్ణ, లింగస్వామి, మంజునాథ్, నవీన్, కార్తీక్ తదితరులు, జనతా యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మరియు పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాలకు జూపల్లి భాస్కర్ రావు రూ.25 వేల విరాళం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** వెల్దండ మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీకి వెల్దండ సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రావు శుక్రవారం తన వంతు సహాయంగా రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. డీజే సౌండ్ బాక్సుల కోసం ఈ మొత్తాన్ని ఉత్సవ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. భక్తిశ్రద్ధలతో భజన కీర్తనలు నిర్వహిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించాలని, అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఉత్సవాలు సంతోషంగా, ఐక్యతతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చౌదర్పల్లి గ్రామ ఉపసర్పంచ్ దొబ్బల రాజీవ్, వార్డు సభ్యులు భరత్, దొబ్బల మహేష్, దొబ్బల నరేష్, దొబ్బల వంశీ, రాజేష్‌తో పాటు గ్రామ యువకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ఆమనగల్ పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఇందులో భాగంగా ఆమనగల్‌లోని సూర సముద్రం చెరువు నిమజ్జన ప్రాంతాన్ని మహేశ్వరం జోన్ డీసీపీ కె. నారాయణ రెడ్డి, మహేశ్వరం డివిజన్ ఏసీపీ ఎస్. జానకి రెడ్డి శుక్రవారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులు సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు, భద్రతా చర్యలు, వాహనాల రాకపోకలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా పోలీసు శాఖ తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆమనగల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు.



# విఘ్నాలు తొలగించి.. శుభాలు ప్రసాదించాలి

### కడ్తాల్‌లో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(కడ్తాల్):** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కడ్తాల్ పట్టణంలో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి ఆమనగల్ సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, సర్పంచ్ రాయ కంటి బిక్షపతి తదితరులతో కలిసి ఆయన పూజల్లో పాల్గొన్నారు.అనంతరం గంప కుటుంబ సభ్యులలో చిరంజీవి సరవిక్ పుట్టినరోజు సందర్భంగా వినాయకుడి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా సుమారు 1,500 మంది భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని కోరారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లోని విఘ్నాలు తొలగిపోయి, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వినాయక నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, పోలీసులు సూచించిన మార్గాలను పాటించి ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా వేడుకలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదగిరి రెడ్డి, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు క్యామ మహేష్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, పలువురు వార్డు సభ్యులు, కాంగ్రెస్, బీజేపీ నాయకులు, ఆర్యవైశ్య, పద్మశాలి సంఘాల ప్రతినిధులు, గంప కుటుంబ సభ్యులు, యువజన సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ చీమ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గౌరవాధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల ఆకాంక్షల కొరకు నిరంతరం పోరాడుతున్న డాక్టర్ చీమ శ్రీనివాస్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు బొడిగే సుదర్శన్, చిలుగూరి సత్తిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఐటిపాముల పుష్ప,కళాకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మల్లం వెంకటేశం, ఫోరం జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి, కొండూరు సత్తయ్య, పల్లెర్ల రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.




# డీజెఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన హత్నూర ప్రముఖులు

### పాల్గొన్న సర్పంచులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 18:** దళిత జర్నలిస్టుల ఫోరం (డీజెఎఫ్) ఆధ్వర్యంలో అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న 11వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికను శుక్రవారం హత్నూర మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి మాట్లాడుతూ.. దళిత జర్నలిస్టులు నిత్యం ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా సేవలందిస్తున్నప్పటికీ సరైన సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. పనిచేస్తున్న దళిత జర్నలిస్టులకు ప్రభుత్వం అభయహస్తం కింద రూ.12 లక్షలు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. నిజాయితీగా వృత్తికి న్యాయం చేస్తున్నప్పటికీ దళిత జర్నలిస్టులు దుర్భర జీవనం సాగిస్తున్నారని యాదగిరి పేర్కొన్నారు. సంగారెడ్డిలో జరిగే 11వ రాష్ట్ర మహాసభల్లో దళిత జర్నలిస్టుల సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన డిమాండ్లను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి దళిత జర్నలిస్టు మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవదాస్, ఉమ్మడి మెదక్ అధ్యక్షుడు రాపాక విజయ్ రాజు, జిల్లా కమిటీ సలహాదారు మీనంపల్లి కిషన్ రావు, జిల్లా కార్యదర్శి ముక్కగళ్ళ యాదన్న, కార్యవర్గ సభ్యులు పరమేశుల కిష్టయ్య, ఆవుల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు కర్రె క్రిష్ణ, సర్పంచ్ లు శ్రీహరి బేగరి, బేగరి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధనం పల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.





## రంగారెడ్డి జిల్లాలో డి ఎం ఎచ్ ఓ దాడులు - రెండు అక్రమ క్లినిక్‌లు సీజ్

**అనుమతులు లేకుండా రక్త పరీక్షలు --- హాఫీజ్‌పేట్ రాయ్ క్లినిక్ సీజ్**

**అక్రమ క్లినిక్‌లపై ఉక్కుపాదం --- కఠిన చర్యలు తప్పవు డి ఎం ఎచ్ ఓస్వర్ణకుమారి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్)** రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అక్రమ క్లినిక్‌లపై తనిఖీలు ముమ్మరం చేస్తున్నట్లు డి ఎం ఎచ్ ఓ డా" స్వర్ణకుమారి తెలిపారు. డి ఎం ఎచ్ ఓ ఆదేశాల మేరకు డి ఎం ఒ గంగాసాని మంజుల, శ్రీనివాస్ బృందం ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. హాఫీజ్‌పేట్‌లోని రాయ్ క్లినిక్, డయాగ్నిక్ సెంటర్ నిర్వహిస్తున్న డా' మహిపాల్ ఎలాంటి అనుమతులు లేకుండా రక్త పరీక్షలు చేస్తున్నందుకు సీజ్ చేశారు. అలాగే నార్సింగిలోని ప్రియదర్శిని క్లినిక్‌ను నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్నందుకు సీజ్ చేశారు. అక్రమ క్లినిక్‌లు, ల్యాబ్‌లపై తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని డి ఎం హెచ్ ఓ హెచ్చరించారు.

## పోక్సో కేసులో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ లో నమోదైన పోక్సో కేసులో నిందితుడు పులికంటి అనిల్ కుమార్ (21) కు ఇరవై సంవత్సరాల జైలు శిక్షతోపాటు, 5,000 జరిమానా విధిస్తూ, బాధితురాలికి 80,000 రూపాయల పరిహారం అందించాలంటూ రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి పద్మావతి తీర్పునిచ్చారు. నల్గొండ జిల్లా తిమ్మాపురం గ్రామానికి చెందిన పులికంటి అనిల్ కుమార్ ఉపాధి నిమిత్తం బడంగ్‌పేట్ ప్రాంతంలోని ఓ ఇంట్లో అద్దెకు నివసిస్తున్న సమయంలో బాధిత మైనర్ బాలికతో పరిచయంతో ఆమెను ఇంటి వద్ద, కాలేజీ వద్ద ప్రేమ పేరుతో వేధిస్తూ, తనను ప్రేమించకపోతే చనిపోతానని బెదిరించి, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పినట్లు, నిందితుడి మాటలను నమ్మిన బాధితురాలిపై అతడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయం బాధితురాలి తల్లికి తెలియడంతో మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు పోలీసులు దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణలో సాక్షుల వాంగ్మూలాలు, బాధితురాలి వాంగ్మూలం, వైద్య, ఫోరెన్సిక్ మరియు ఇతర ఆధారాలను పరిశీలించిన గౌరవ న్యాయస్థానం నిందితుడిపై నేరం రుజువైనట్లు నిర్ధారించింది. దీంతో రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్సో కోర్టు గౌరవ న్యాయమూర్తి పద్మావతి నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 5,000 జరిమానా విధిస్తూ, బాధితురాలికి 80,000 పరిహారం అందించాలని ఆదేశిస్తూ తీర్పు వెలువరించారు.

# వినాయక నిమజ్జన శోభాయాత్రలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు...

**శంకర్‌పల్లి సీఐ జి. రుద్వీర్ కుమార్ హెచ్చరిక..**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** వినాయక నిమజ్జన శోభాయాత్రల్లో ఎవరైనా అత్యుత్సాహం ప్రదర్శిస్తే, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శంకర్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. రుద్వీర్ కుమార్ హెచ్చరించారు. శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ, వినాయక ఉత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతియుతంగా నిమజ్జనాలు జరిగేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించామన్నారు.

**సీఐ రుద్వీర్ కుమార్ సూచనలు - నిబంధనలు ఇవే:**

నిమజ్జన శోభాయాత్రల్లో డీజేలకు అనుమతి లేదు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం నిర్ణీత డెసిబుల్స్ కంటే ఎక్కువ సౌండ్ పెడితే కేసులు నమోదు చేస్తాం. మద్యం సేవించి వాహనాలు నడపడం, శోభాయాత్రల్లో అసభ్యంగా ప్రవర్తించడం, ఇతర మతాలను కించపరిచేలా పాటలు, నినాదాలు చేయడం నిషేధం. నిమజ్జనానికి ముందుగా పోలీస్ శాఖ నుండి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. అనుమతి లేకుండా విగ్రహాలు తరలిస్తే చర్యలు ఉంటాయి. విద్యుత్ వైర్లు, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా విగ్రహాల ఎత్తును పరిమితిలో




ఉంచాలి. యువత ఎవరైనా బైకులపై సైలెన్సర్లు తీసి హోరెత్తిస్తూ వెళ్తే, వీలింగ్ చేస్తే వాహనాలు సీజ్ చేసి కేసులు పెడతామని హెచ్చరించారు. "ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలి. ప్రతి నిమజ్జన శోభాయాత్రను సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షిస్తున్నాం. ఎక్కడైనా గొడవలు, ఘర్షణలకు పాల్పడితే వెంటనే అదుపులోకి తీసుకుంటాం" అని సీఐ రుద్వీర్ కుమార్ స్పష్టం చేశారు. శంకర్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాల్లోని వినాయక మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీలతో ఇప్పటికే సమావేశాలు నిర్వహించామని, వారికి అవగాహన కల్పించామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు ఏదైనా సమస్య ఉంటే వెంటనే డయల్ 100,112 కు లేదా శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# హయత్‌నగర్‌లో ఘనంగా విశ్వకర్మయజ్ఞ మహోత్సవం







**స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో యజ్ఞ హోమాలు**

**వేలం పాటలో రూ.56 వేలకు పలికిన విశ్వకర్మ లడ్డూ**

**భారీగా తరలివచ్చిన విశ్వకర్మ బంధువులు**

**ప్రత్యేక పూజల అనంతరం ఘనంగా మహా అన్నదానం**

**క్రైమ్ మిర్రర్,హయత్‌నగర్ సెప్టెంబర్ 18:** విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని హయత్‌నగర్‌లోవిశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని గురువారం వినాయక్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు. హయత్‌నగర్ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశ్వకర్మ బంధువులు, స్వర్ణకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేద మంత్రోచ్ఛారణలు, ప్రత్యేక పూజలు, యజ్ఞ హోమాలతో కార్యక్రమ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

**భక్తిశ్రద్ధలతో యజ్ఞ హోమాలు**

విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సంప్రదాయబద్ధంగా యజ్ఞ హోమాలను చేపట్టారు. విశ్వకర్మ సమాజం, స్వర్ణకారుల కుటుంబాల సంక్షేమం, దేశ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలను ఆకాంక్షిస్తూ యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారుభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు.

**రూ.56 వేలకు విశ్వకర్మ లడ్డూ**


యజ్ఞ మహోత్సవంలో నిర్వహించిన విశ్వకర్మ లడ్డూ వేలం పాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు ఉత్సాహంగా పాల్గొన్న వేలం పాటలో విశ్వకర్మ లడ్డూ రూ.56 వేల ధరకు పలికింది. లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు ఆసక్తిగావేలం పాటలో పాల్గొనడంతో సందడి నెలకొంది. ఈ సంవత్సరం పెద్ద అంబర్పేట్ గ్రామానికి చెందిన స్వర్ణకారుడు చిలుమోజు సంతోష్ చారి దంపతులు లడ్డును దక్కించుకున్నారు. వారికి స్వర్ణకార సంఘం సభ్యులు లడ్డును అందజేసి ఘనంగా సన్మానించారు.

**విశ్వకర్మ బంధువులతో సందడిగా..**

హయత్‌నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి విశ్వకర్మ బంధువులు భారీగా తరలివచ్చారు. మహిళలు, యువత, పెద్దలు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. విశ్వకర్మ సమాజ ఐక్యతను చాటేలా యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

**యజ్ఞం అనంతరం మహా అన్నదానం**

ప్రత్యేక పూజలు, యజ్ఞ హోమాలు ముగిసిన అనంతరం భక్తుల కోసం హయత్ నగర్ స్వర్ణకార సంఘం ముఖ్య సలహాదారులు పెరికేటి నాగరాజు చారి, పల్లవి రామేశ్వరి దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విశ్వకర్మ స్వర్ణకార సంఘ బంధువులు, వినాయక నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండోజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కమ్మదనం సంతోష్ చారి, గౌరవ అధ్యక్షులు రాగిఫణి సతీష్ చారి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు చెన్నోజు కేశవాచారి, ప్రధాన కార్యదర్శి తుడుమిళ్ళ ప్రవీణ్ చారి, కోశాధికారి బత్తినోజు నగేష్,ముఖ్య సలహాదారులు పెరికేటి నాగరాజు చారి, గౌరవ సలహాదారులు చేపూరి యాదగిరి చారి, కార్యనిర్వాహక కార్యదర్శి కందుకూరి ఉదయ చారి, సభ్యులు కొండోజు ప్రవీణ్ చారి, కొల్లోజు బ్రహ్మచారి, గుడికందులబ్రహ్మచారి,ముత్తోజు బ్రహ్మచారి, బత్తినోజు నరసింహ చారి, కొల్లోజు బ్రహ్మచారి, ఆకవరపు సతీష్ చారి, నారోజు జగదీష్ చారి, బత్రినోజు సన్నీ చారి, తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుడికి ప్రత్యేక పూజలు...

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్ :** మాదాపూర్ డివిజన్ పరిధిలో లో నీ గుట్టల బేగంపేట్ లో నీ గల్లీ కా గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్లీకా గణేష్ యూత్ అసోసియేషన్ ప్రతి ఒక్కరూ దైవచింతను అలవర్చుకోవాలి ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గల్లి కా గణేష్ సభ్యులు ఒరిగంటి రాజశేఖర్, శివ యాదవ్, రాస, అరుణ్, గణేష్,యశ్వంత్, కార్తీక్, దినేష్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో పడకేసిన పారిశుధ్యం

**అలంకార ప్రాయంగా సెగ్రిగేషన్ షెడ్**

**పారిశుధ్యం నిర్వహణపై నిర్లక్ష్యం వద్దు**

**సెగ్రిగేషన్ షెడ్లు వినియోగంలోకి తేవాలి**

**బీఆర్ఎస్వీ యూత్ నాయకులు తక్కెళ్ల నాగార్జున డిమాండ్**

**క్రైమ్ మిర్రర్ , నేరేడుచర్ల :** నేరేడుచర్ల మండలం జానలదిన్న గ్రామపంచాయతీలో లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ ప్రస్తుతం నిరుపయోగంగా మారిందని,గ్రామంలో చెత్తను శాస్త్రీయంగా వేరు చేసి నిర్వహించాల్సిన ఈ షెడ్ వినియోగంలో లేకపోవడంతో, చెత్త రోడ్ల వెంబడి పేరుకుపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నయని బీఆర్ఎస్వీ యూత్ నాయకులు తక్కెళ్ళ నాగార్జున అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల దుర్వాసనలు వ్యాపిస్తున్నాయని ,దోమలు, ఈగలు పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ప్రజాధనంతో నిర్మించిన సదుపాయాలు ఉపయోగించకుండా వదిలేయడం బాధాకరమని . గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, సెగ్రిగేషన్ షెడ్ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, గ్రామంలోని చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని వారు కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టి, గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు షేక్ నాగుల్ మీరా, మధు ,శ్రీనివాస్ ,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాతను అవమానిస్తే సహించేది లేదు: టి. రామకృష్ణ**



**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌ను అరెస్టు చేసిన నేపథ్యంలో, ఆయనపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి. డి హెచ్ పి ఎస్ జాతీయ నాయకులు.టి. రామకృష్ణ డిమాండ్ చేశారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం, ఆయన చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం అని ఆయన పేర్కొన్నారు.అంబేద్కర్‌ను అవమానించడం అంటే రాజ్యాంగ విలువలను అవమానించడమే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాదని, కోట్లాది అణగారిన వర్గాల ప్రజలకు హక్కులు, ఆత్మగౌరవం, సమానత్వం అందించిన మహనీయుడని రామకృష్ణ అన్నారు.ప్రపంచ మేధావి అంబేద్కర్‌ను 'కల్పిత నాయకుడు'గా చిత్రీకరించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన పోరాటాన్ని చరిత్ర నుంచి చెరిపివేయడం ఎవరి తరం కాదని అన్నారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను బాధ్యతారహితమైన అవమానకర ప్రచారాలకు ఉపయోగించరాదని, భావ ప్రకటనా స్వేచ్ఛతో పాటు ఇతరుల గౌరవం, సామాజిక సామరస్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వం, పోలీసు శాఖ సమగ్ర విచారణ జరపాలి హమారా ప్రసాద్‌పై నమోదైన కేసులో ఆరోపణల స్వభావాన్ని సమగ్రంగా విచారించి, వర్తించే చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని టి. రామకృష్ణ డిమాండ్ చేశారు.దేశద్రోహం తదితర కఠిన నిబంధనలు వర్తిస్తాయా అనే అంశాన్ని చట్టపరంగా పరిశీలించాలని, నేరం రుజువైతే చట్టం ప్రకారం శిక్షించాలని కోరారు. అంబేద్కర్‌ను అవమానించే వ్యాఖ్యలు, కులమత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలను అడ్డుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ పరిరక్షణ కోసం సీపీఐ నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని స్పష్టం చేశారు.

# బైబిల్ బోధన..క్షుద్రపూజల ప్రస్తావనా..?






**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** చదువుతో పాటు విద్యార్థుల్లో విలువలు,ఆత్మవిశ్వాసం పెంచాల్సిన తరగతి గదిలో ఓ ఉపాధ్యాయుడి వ్యవహారం శైలి పై విద్యార్థులు చేసిన ఆరోపణలు కలకలం రేపుతున్నాయి.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం పులు మామిడి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడు సుధాకర్ తమను తిడుతూ, కొడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయా తరగతుల విద్యార్థులు ఆరోపించగా,తరగతి గదిలో చదువుకు సంబంధం లేని క్షుద్రపూజలకు సంబందించిన,మతపరమైన అంశాలను ప్రస్తావించడంతో పాటు కొన్ని బైబిల్ పుస్తకాలను చూపించారని,దింతో తమకు భయాన్ని కలిగించాయని విద్యార్థులు చెప్పుకొచ్చారు.ఈ ఆరోపణల నేపథ్యంలో పులు మామిడి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో అసలేం జరుగుతోందన్న చర్చ మొదలైంది.ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులతో పాటు బీజేపీ నాయకులు పాఠశాలకు చేరుకుని ప్రధానోపాధ్యాయురాలుతో పాటు తరగదుల్లో ఉన్న విద్యార్థులతో మాట్లాడి జరిగిన సంఘనలకు సంబందించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.సమాచారం అందుకున్న నవాబ్ పేట్ ఎస్సై గిరి అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.విద్యార్థుల సంబందించిన సమస్య గురుంచి తల్లిదండ్రులతో,బీజేపీ నాయకులతో ఎస్సై మాట్లాడారు.ఉపాధ్యాయుడి బోధనా విధానం, విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్న తీరు, తరగతి గదిలో ప్రస్తావించిన అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని,విద్యార్థుల్లో అనవసరమైన భయాందోళనలు కలిగించే పరిస్థితులు ఉండకూడదని వారు అన్నారు.పాఠశాలలో ఆ ఉపాధ్యాయుడు చేసింది నిజమని నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం ఉపాధ్యాయుడి పై చర్యలు తీసుకోవాలని కోరారు.

**పాఠశాలకు హాజరుకాని ఉపాధ్యాయుడు.**

పులుమామిడి ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడి సుధాకర్ తీరుపై విద్యార్థులు ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఆ ఉపాధ్యాయుడు పాఠశాలకు రావడం లేదని సమాచారం.ఆయన సెలవు తీసుకోవడానికి గల కారణాలు స్పష్టంగా తెలియరాలేదు.ఆరోపణలపై అధికారుల విచారణ అనంతరం వాస్తవాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

**పోలీస్ స్టేషన్ లో పిర్యాదు.**

హిందీ ఉపాధ్యాయుడు సుధాకర్ విద్యార్థులను తిట్టడంతో పాటు కొట్టారని,తరగతి గదిలో చదువుకు సంబంధం లేని క్షుద్రపూజలకు సంబంధించిన అంశాలను,బైబిల్ పుస్తకాలను చూపించి మతపరమైన భోదన విషయాలను చెప్పారని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చారని ఇదే విషయం పై ప్రధానోపాధ్యాయురాలు శిరీష పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారాని నవాబ్ పేట్ ఎస్సై గిరి తెలిపారు.ఉపాధ్యాయురాలు ఫిర్యాదు మేరకు సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై గిరి తెలిపారు.

# వెయ్యి రోజుల ప్రజా పాలనలో రెండు వేల కోట్లు మంజూరు చేయించిన

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్యాయాదవ్



**క్రైమ్ మిర్రర్ సంస్థాన్ నారాయణపురం:-** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి రెండు వేల కోట్ల రూపాయలు మంజూరు చేయించాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన రాజ్ గోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రోడ్ల అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి హ్యామ్ పథకాల ద్వారా వెయ్యి కోట్లకు పైగా మంజూరు అయ్యాయని తెలిపారు. పంచాయతీరాజ్ రోడ్లను ఆర్అండ్ బి రోడ్లుగా మార్చి డబల్ రోడ్డుగా వేయడం. పంచాయతీ రాజ్ రోడ్డు 12 ఫీట్ల ఉండేదాన్ని 18 ఫీట్లుగా వేస్తు పెద్ద ఎత్తున విధులు మంజూరు చేశారని చెప్పారు. విద్యుత్ సబ్ స్టేషన్లు,హెల్త్ సబ్ సెంటర్స్, ఇంటిగ్రేటెడ్ స్కూల్. తో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు పట్టుబట్టి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పది సంవత్సరాల కాలంలో ఇన్ని నిధులు రాలేదని వచ్చిన నిధులు కూడా రాజ్ గోపాల్ రెడ్డి రాజీనామా తోనే వచ్చాయని పేర్కొన్నారు .నియోజకవర్గంలో తమ ఉనికి చాటుకోవడం కోసమే బిఆర్ఎస్ బిజెపి పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారం అడ్డం పెట్టుకొని కెసిఆర్ కుటుంబం లక్షల కోట్లు దోచుకుందని విమర్శించారు. నిండు అసెంబ్లీలో కెసిఆర్ కుటుంబ దోపిడీనీ సీఎం రేవంత్ రెడ్డి బయట పెట్టడం తో కేటీఆర్,హరీష్ రావు లు కల్లు తాగిన కోతి లాగా అరుస్తున్నారని విమర్శించారు. కెసిఆర్ ఆక్రమించిన భూములపై అక్రమంగా సంపాదించిన ఆస్తులపై విచారణ జరిపి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేద ప్రజలకు పంపించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో సీనియర్ నాయకులు మందుగుల బాలకృష్ణ, కుక్కల నరసింహ,సర్పంచ్ లు జరుపుల జగన్,కరెంటు లక్ష్మీశ్రీరామ్ నాయక్, తోటకూరి శంకర్ లోడ్ రఘు,నాయకులు కురిమిద్దే గోపాల్, బద్దుల యాదగిరి, జేరుపుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హిందువు విద్యార్థిపై చేయి చేసుకున్న ఘటనపై ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం క్షమాపణలు తెలిపారు

**వనపర్తి సెప్టెంబర్ 18 క్రైమ్ మిర్రర్:** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని గురువారం ప్రవేట్ పాఠశాలలో విద్యార్థిపై చేయి చేసుకున్న ఘటనకు సంబంధించి. శుక్రవారం మేనేజ్‌మెంట్ మురళీధర్ రెడ్డి స్పందిస్తూ హిందూ సంఘాల నాయకులు, హిందూ బంధువులు మరియు ఈ ఘటనతో మనోభావాలు దెబ్బతిన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక క్షమాపణలు తెలిపారు. పాఠశాలలో జరిగిన ఈ ఘటన తప్పేనని, పిల్లలపై ఎప్పుడు చేయి చేసుకోమని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటన వల్ల హిందూ సంఘాల నాయకులు, హిందూ సమాజ సభ్యులు మరియు విద్యార్థి కుటుంబ సభ్యుల మనోభావాలు బాధపడ్డందుకు ఇకపై పాఠశాలలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకుంటామని, విద్యార్థుల పట్ల మరింత బాధ్యతాయుతంగా, గౌరవంగా వ్యవహరించేలా ఉంటామని హామీ ఇచ్చారు. జరిగిన తప్పును అర్థం చేసుకున్నాం. ఈ ఒక్క ఘటనను ఇక్కడితో ముగించి, తమను క్షమించి వదిలేయాలని హిందూ సంఘాల నాయకులు, హిందూ బంధువులు మరియు మీడియా పెద్దలకు ప్రతి ఒక్కరినీ మనస్ఫూర్తిగా కోరుతున్నాం" అని మురళీధర్ రెడ్డి ఏబీవీపీ ఆధ్వర్యంలో వీడియో రిలీజ్ చేశారు.





# లోన లొటారం పైన పటారం అంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**వనపర్తి సెప్టెంబర్ 18 క్రైమ్ రిపోర్టర్ :** వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలో గుర్తింపు అనుమతులు లేకుండా నడుపుతున్న. సంస్కార్ ఇంటర్నేషనల్ . సరస్వతి ఇంటర్నేషనల్. పేర్లతో నడుపుతున్న పాఠశాలను పెబ్బేరు మండల విద్యాధికారి యస్ జయరాములు రికార్డులను పరిశీలించి పాఠశాలను శుక్రవారం సీజ్ చేయడం జరిగింది. ఆ పాఠశాలలోని విద్యార్థులను ఆన్లైన్ లో విద్యాశాఖ అధికారి చెక్ చేస్తే పెబ్బేరు మండలంలో . వేరే ప్రైవేట్ పాఠశాలల్లో రికార్డుల్లో . ఆన్లైన్లో ఉండి ఈ పాఠశాలలో చదువుతున్నారని. విద్యార్థులను. రికార్డులోఉన్న స్కూల్ లోకి పంపించేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ జయరాములు మాట్లాడుతూ.విద్యాశాఖ నుండి గుర్తింపు అనుమతులు పొందకుండా పాఠశాల తరగతులను నిర్వహించడం పాఠశాల విద్య జీవో ఎంఎస్ నశీ.1 ప్రకారం చట్టరీత్యా నేరం మరియు అట్టి నిర్వాహకులకు జరిమానాతో పాటు మరియు ఉన్నతాధికారులకు సిఫార్సు చేయడం ద్వారా విద్యాశాఖ నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించే ముందు ఆ పాఠశాల గుర్తింపు అనుమతులు ఉన్నాయా లేదా అనే పూర్తి వివరాలు తెలుసుకుని చేర్పించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో. పెబ్బేరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గుండ్రాతి నరసింహ గౌడ్ .వెంకటేష్, వీ=జ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పంచవటి కాలనీ సాయి లక్ష్మి కాలనీలో ఘనంగా గణపతి పూజ

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** నార్సింగి సర్కిల్ పరిధిలోని మణికొండ పంచవటి కాలనీ, సాయిలక్ష్మి కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి గణపతి పూజా కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ప్రకాశ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపానికి విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, స్థానికులకు సంక్షేమ సంఘం ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. పూజా అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, భక్తి గీతాల ఆలపన ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పడంతో పాటు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా చిన్నారుల్లో సాంస్కృతిక విలువలు, భక్తిభావం పెంపొందుతాయని తెలిపారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, సీతారాం దులిపాల, మణికొండ డివిజన్ అధ్యక్షులు శ్రీరాములు, రామసుబ్బారెడ్డి, మహమ్మద్ బషీర్, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, శ్రవణ్ కుమార్, శివగంగ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘం సభ్యులు, నాయకులు, మహిళలు, చిన్నారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లె చెరువులో ఘనంగా గణపతి పూజ, అన్నదానం



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** కాటేదాన్ డివిజన్ పరిధిలోని పల్లె చెరువు ప్రాంతంలో గణేశ్ మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి విశేష అభిషేకాలు, పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మండప ప్రాంగణం భక్తుల ఆధ్యాత్మిక నినాదాలు, గణపతి బప్పా మోరియా జయజయధ్వనులతో మారుమోగింది. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గణనాథుని కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు రామస్వామి, అశోక్ కుమార్, చిన్నం ప్రవీణ్, సునీల్, నరేష్, సంతోష్లతో పాటు స్థానిక ప్రముఖులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.